# 'కార్పొరేషన్'పై పట్టు సాధిస్తున్న సిపిఐ





- కమ్యూనిస్టు పార్టీలో భారీ చేరికలు.
- 50, 43 డివిజన్ల నుంచి 110 కుటుంబాలు చేరిక.
- సర్వశక్తులొడ్డి కొత్తగూడెం కార్పొరేషన్'ను కైవసం చేసుకుందాం.
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జనవరి 27 / అక్షరం న్యూస్ –: : కొత్తగూడెం కార్పొరేషన్'పై సిపిఐ రోజురోజుకు పట్టు సాధిస్తుంది. గత గులాబీ హవాలోనూ కొత్తగూడెం మున్సిపాలిటీలో ఎనిమిది ప్రధానమైన వార్డులు సాధించి సత్తాచాటిన సిపిఐ అసెంబ్లీ ఎన్నికల అనంతరం కొత్తగూడెం, పాల్వంచ పట్టణాల్లో పరిధిలో మరింత బలం పెంచుకుంది. కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో సిపిఐ మరింత దూకుడు పెంచింది. శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు చొరవతో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, పార్టీ శ్రేణులు అందిస్తున్న సేవలు పార్టీ మరింత బలోపేతానికి బాటలు వేస్తున్నాయి. ఈ నేపథ్యంలో కొత్తగూడెం డివిజన్ పరిధిలోని చేరికల పరంపర కొనసాగుతుండగా మంగళవారం జిల్లా కార్యాలయం శేషగిరిభవన్'లో జరిగిన కార్యక్రమంలో కార్పొరేషన్ పరిధిలోని 50, 43 డివిజన్ల చెందిన 110 కుటుంబాలు జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా సమక్షంలో సిపిఐలో చేరాయి. కొత్తగూడెం పట్టణ పరిధిలోని రామాటాకీస్ ఏరియా 50వ డివిజన్కు చెందిన యెర్ర రాజు, తందూరి అరుణ్, కోసరబోయిన రమేష్, అజయ్, సలీం, శ్రీను, చంటి నేతృత్వంలో 60 కుటుంబాలు సీపీలో చేరగా, పాల్వంచ పట్టణంలోని నెహ్రూనగర్ 43వ డివిజన్కు చెందిన వెంకటేష్, అవినాష్, ప్రశాంత్, మురళి కృష్ణ, నాగమణి, వెంకటేశ్వర్లు నేతృత్వంలో 50కుటుంబాలు సిపిఐలో చేరాయి. వీరికి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా ఎర్ర కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో సిపిఐకి ఎదురు లేదని, త్వరలో జరగనున్న కార్పొరేషన్ ఎన్నికల్లో 60 డివిజన్లనుంచి ప్రజాదరణ ఉన్న అభ్యర్థులను ఎంపికచేసి పోటీకి సిద్ధం చేశామన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గరాసి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, వుప్పుశెట్టి రాహుల్, ఎస్ కె ఫహీమ్, పిడుగు శ్రీనివాస్, యాంధ్ర మహేష్, బోయిన విజయకుమార్, దాసరి శ్రీనివాస్, నరేందర్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.



## కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి బుద్ది చెప్పాలి మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్

**కళ్యాణ్ నగర్ లక్ష్మి నగర్ లో కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డుల పంపిణీ**



జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

అబద్దాలకు మట్టసాలకు కెరాఫ్ కాంగ్రెస్ పార్టీ, అడ్డగోలు హామిలిచ్చి అమలు చేయకుండా ప్రజలను వచించింది రెవంత్ సర్కార్ కాంగ్రెస్ పార్టీ అని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ గారు అన్నారు. మంగళవారం స్దానిక కళ్యాణ్ నగర్ లక్ష్మినగర్లో కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డులను ప్రజలకు పంపిణీ చేశారు. కాంగ్రెస్ రెండు సంవత్సరాలుగా చేస్తున్న మట్టసాలను మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గారు వివరించారు. అనంతరం అయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు సమయంలో ప్రతేక్షంగా సంతకాలు చేసిన అభయహస్తం కార్డు పేరిట ప్రతి ఇంటికి అందించి నమ్మబలికి ఎన్నికల్లో గెలిచాకా హామిలను అమలు పర్చడం లేదన్నారు. ఎన్నికల సమ యంలో దొంగ హామీలు ఇవ్వడం అధికారం లోకి వచ్చాక మర్చిపోవడం కాంగ్రెస్కు పరి పాటిగా మారిందని మండిపడ్డారు. 420 హామీలు, ఆరు గ్యారెంటీలు ఇచ్చి, 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి రెండు సంవత్సరాలు గడుస్తున్నా వాటి ఊసే ఎత్తడం లేదని దుయ్య బట్టారు. వృద్ధులు, వితంతువులు, బీడీ కార్మి కులు, దివ్యాంగులకు డబుల్ పెన్షన్లు, ఆడబి డ్డల వివాహానికి తులం బంగారం, పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే ఆడ పిల్లలకు సైకిళ్లు, స్కూటీలు, రైతులకు రుణమాఫీ, నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్, విద్యా భరోసా, ఉచిత కరెంట్, గ్యాస్ వంటి పథకాల్లో ఏ ఒక్కటీ సక్రమంగా అమలు చేయలేదన్నారు. ఉద్యమకారులకు 250చదరపు గజాల ఇంటి స్థలం, రూ.5 లక్షలు ఇస్తామని నమ్మించి మో సం చేశారన్నారు. రాజీవ్ యువ కిరణాల పేరుతో నాలుగుసార్లు దరఖాస్తులు తీసుకుని, ఇప్పుడు వాటి ఊసే ఎత్తడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసాలను ప్రజా ల్లోకి తీసుకెళ్లడానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రె డెంట్ కేటీఆర్ గారు కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, పార్టీ కార కర్తలు బాకీ కార్డును గడపగడపకూ తీసుకె ప్రజలను చైతన్యం చేయాలని పిలుపు చ్చారు. కాంగ్రెస్ పార్టీ మెసాలను విసిగిపోయున ప్రజలు తిరిగి కేసీఆర్? గారి పాలన ను కోరుకుంటున్నారని, అన్ని వర్గాల ప్రజలను మట్టసం చేసిన కాంగ్రెస్ పార్టీ కి మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు బుద్ది చెప్పాలన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు మూల విజయ రెడ్డి గోపు అయులయ్య యాదవ్ పర్లపల్లి రవి నారాయణదాసు మారుతి చెలకలపల్లి శ్రీనివాస్ కల్వచర్ల కృషవేణీ బాదె అంజలి ముద్దసాని సంధ్యా రెడ్డి బోడ్డుపల్లి శ్రీనివాస్ మేడి సదానందం ఆర్మనపల్లి శ్రీనివాస్ కుమార్ నాయక్ కరవేద శ్రీనివాస్ రెడ్డి పిల్లి రమేష్ జిట్టవేన ప్రశాంత్ కుమార్ బస్వరాజ్ గంగరాజ్ కిరన్ జీ కనకలక్ష్మి గుర్రం పద్మ

## సమ్మక్క జాతర ఏర్పాట్లను పరిశీలించిన,రెవెన్యూ పోలీస్ అధికారులు



ఓదెల /పెద్దపల్లి, జనవరి 27 (అక్షరం న్యూస్) ఓదెల

మండలంలోని కొలనూరు సమ్మక్క జాతర ఏర్పాట్లను రెవెన్యూ పోలీసు అధికారులు మంగళవారం సాయంత్రం పరిశీలించారు. 28 నుండి 30 వరకు జరగనున్న జాతర ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఇబ్బందులు జరగకుండా పార్కింగ్ తో పాటు ఏర్పాట్లను పరిరక్షించారు. ఓదెల తాసిల్దార్ ధీరజ్ కుమార్, సుల్తానాబాద్ సి ఐ సుబ్బారెడ్డి, పోత్కపల్లి దీకొండ రమేష్ నాతో పాటు జాతర కమిటీ చైర్మన్ కొలిపాక మదనయ్య ముదిరాజ్ స్థానిక నాయకులు జాతర చుట్టూ ఏర్పాట్లను పరిశీలించారు. జాతర వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి,ఎస్ఐ దీకొండ రమేష్లు ద్విచక్ర వాహనంపై చుట్టుపక్కల పరిసర ప్రాంతాలను పరిశీలించారు. జాతర ఆవరణలో పరిశుభ్రతపై ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ గౌతమ్ జూనియర్ అసిస్టెంట్ అనిల్ కుమార్ జాతర చైర్మన్ కొలిపాక మధునయ్య ముదిరాజ్ సర్పంచ్ కనకయ్య బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్రే సంజీవరెడ్డి పుల్ల సదయ్య దొడ్డ శంకర్ తో పాటు గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు ఇరువురితోపాటు మండలంలోని పలువురు జిపి కార్యదర్శులను ప్రత్యేకంగా నియమించారు.

## బహుజన రాజ్యం బి ఎస్ పి తోనే సాధ్యం

**బి ఎస్ పి: జిల్లా అధ్యక్షుడు హరిలాల్ నాయక్**



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ జనవరి27/అక్షరం న్యూస్: బహుజన రాజ్యం బి ఎస్ పి తోనే సాధ్యమని జిల్లా అధ్యక్షుడు హరి లాల్ నాయక్ అన్నారుమంగళవారం ఎల్లా రెడ్డి పట్టణ కేంద్రంలో ఎల్లారెడ్డి మున్సిపల్ 12వ వార్డు నుండి మర్లు సాయిబాబాకు అప్లికేషన్ ఫారంను అందజేశారు ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బల హీన వర్గాలైన బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలతో పాటుఅగ్రవర్గాల పేదలకు బహుజన సమా జ్ పార్టీ తోటే న్యాయం జరుగుతుందని అ న్నారుఈకార్యక్రమంలోరాష్ట్రఉపాధ్యక్షు డు రామకృష్ణ కామారెడ్డి అసెంబ్లీ ఇంచార్జ్ ఈరికాయల సాయిలుఎల్లారెడ్డి అసెంబ్లీ ఉ పాధ్యక్షులుకుసులకంటిసాయిలుపాల్గొన్నారు

## యువకుడు ఆత్మహత్య...!

కరీంనగర్/చిగురు మామిడి/జనవరి 27 (అక్షరం న్యూస్)

కాలేజీకి వెళ్లి హాల్ టికెట్ తెచ్చుకుంటానని చెప్పి సైదాపూర్ మండలం సోమారం గ్రామ శివారులో నీ, కాకతీయ కెనాల్ కాలువలో శవమై తేలాడు... వివరాల్లోకి వెళితే...



చిగురుమామిడి మండలం నవాబుపేట్ గ్రామానికి చెందిన కక్కెర్ల వివేక్ డిగ్రీ కరీంనగర్ లో వాగేశ్వరి డిగ్రీ కళాశాలలో డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. డిగ్రీ మొదటి సంవత్సరంలో మూడు సబ్జెక్టులు ఫెయిల్ కాగా,పరీక్ష ఫీజు కట్టి పరీక్షలు వ్రాయగా, మరల రెండు సబ్జెక్టులు ఫెయిల్ అవగా, తను ఫెయిల్ అయిన విషయం తల్లికి తెలిస్తే బాధపడుతుందని, తన లో తానే కుమిలిపోయి, మనోవేదనతో ఇంటి నుండి వెళ్లి కాకతీయ కెనాల్ కాల్వలో దూకి, ఆత్మహత్య చేసుకున్నట్లుగా, మృతుడు తల్లి సవిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, అన్ని కోణాలలో దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పృధ్వీధర్ గౌడ్ తెలిపారు. శవం పోస్టుమార్టం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు.

## మున్సిపల్ ఎన్నికల్లో 'గులాబీ' జెండా ఎగురవేయాలి: మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

- బెల్లంపల్లి మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం
- కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపు



మంచిర్యాల జిల్లా /?బెల్లంపల్లి /జనవరి 27 /అక్షరం న్యూస్ –

రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బెల్లంపల్లి మున్సిపాలిటీపై బిఆర్ఎస్ జెండా ఎగురవేసి, చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకోవడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన మున్సిపల్ ఎన్నికల సన్నాహక మరియు ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి బెల్లంపల్లి ఎన్నికల ఇంచార్జ్?లు నగేష్ ముదిరాజ్, గోగుల రవీందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టాలి:ఈ సందర్భంగా దుర్గం చిన్నయ్య మరియు ఇంచార్జ్?లు మాట్లాడుతూ.. బిఆర్ఎస్ హయాంలో బెల్లంపల్లిలో జరిగిన అద్భుతమైన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని కోరారు. అదే సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఇచ్చిన 'గ్యారెంటీ' హామీలు ఏ విధంగా విఫలమయ్యాయో ప్రజలకు తెలియజేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు బాకీ పడిన 'బాకీ కార్డు'ను ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని, కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సూచించారు. గెలుపును కేసీఆర్, కేటీఆర్ కు బహుమతిగా ఇవ్వాలని వారు పిలుపునిచ్చారు భారీగా తరలివచ్చిన శ్రేణులు:ఈ సమావేశంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నూనెటి సత్యనారాయణ, మాజీ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, సమన్వయ కమిటీ చైర్మన్ ఎరుకల సుందర్ రావు, బిఆర్ఎస్వై పట్టణ అధ్యక్షుడు సబ్బని అరుణ్, బిఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు బడికెల శ్రావణ్ పాల్గొన్నారు. వీరితో పాటు నియోజకవర్గంలోని మాజీ జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, మాజీ కౌన్సిలర్లు, ఏఎంసీ, పీఏసీఎస్ చైర్మన్లు, పార్టీ అనుబంధ కమిటీల నాయకులు మరియు భారీ సంఖ్యలో కార్యకర్తలు హాజరయ్యారు.



## కేశవపట్నం వైద్య సిబ్బంది సేవలకు ఉత్తమ ప్రశంస పురస్కారం



శంకరపట్నం/కరీంనగర్/జనవరి 27/అక్షరం న్యూస్:–

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామానికి చెందిన వైద్య సిబ్బంది జిల్లా వైద్యాధికారితో ప్రశంస పత్రలు అందుకున్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని కేశవపట్నం ఏఎన్ఎం బొజ్జనపల్లి శ్రీవాణి, ఆశ కార్యకర్త పెరంబదూర్ లలిత సేవలను గుర్తించి జిల్లా వైద్యాధికారి వెంకటరమణ ప్రశంస పత్రాలను అందజేశారు. వైద్య సిబ్బంది వారు చేస్తున్న పనిని వృత్తిగా కాకుండా బాధ్యతగా వైద్య సేవలు అందించాలని డి ఎం హెచ్ ఓ సూచించారు.

## జర్నలిస్ట్ దాడిపై జర్నలిస్టులు ఆగ్రహం

శంకరపట్నం/ కరీంనగర్/జనవరి 27/అక్షరం న్యూస్ :–

జర్నలిస్ట్ పై దాడులకు పాల్పడితే సహించేది లేదని శంకరపట్నం మండల జర్నలిస్టులు ముక్తకంఠం తో హెచ్చరించారు.శంకరపట్నం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా ఎదురుగా కరీంనగర్– వరంగల్ జాతీయ రహదారిపై పత్రిక స్వేచ్ఛను హరించడం అన్యాయమని జర్నలిస్టులపై దాడులు చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని జాతీయ రహదారిపై సోమవారం శంకరపట్నం జర్నలిస్టులు నిరసన వ్యక్తం చేశారు.నిరసన చేయడంతో జాతీయ రహదారిపై భారీగా వాహనాలు నిలిచిపోవడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని నిరసన చేస్తున్న జర్నలిస్టులను శాంతింప చేసారు.అనంతరం జర్నలిస్టులు మాట్లాడుతూ మహబూబ్ బాద్ జిల్లా గార్ల మండలం నమస్తే తెలంగాణ రిపోర్టర్ సోమయ్య పై అధికార పార్టీ నాయకులు దాడులకు పాల్పడడం, గాయపరచడం బాధాకరణమన్నారు.పత్రిక స్వేచ్ఛ పై భావ ప్రకటన హక్కు పై జరిగిన దాడిగా పరిగణిస్తున్నామన్నారు.ఇలాంటి దాడులను ప్రోత్సహించకుండా పునరావృతం కాకుండా ప్రభుత్వం వెంటనే దాడికి పాల్పడిన దుండగులపై హత్యాయత్నం కేసులు నమోదు చేయాలని, నిందితులు ఎంతటి వారనైనా కఠినంగా వ్యవహరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రభుత్వం జర్నలిస్టుల పై దాడులను ప్రోత్సహించకుండా కఠినమైన చట్టాలు తీసుకువచ్చి అమలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కొరిమి వెంకటస్వామి,కోరెం శ్రీనివాసరెడ్డి(సాక్షి),గోపు శ్రీనివాస్ రెడ్డి( నమస్తే తెలంగాణ),బూర్ల వెంకటేష్( మన ప్రగతి),తాళ్లపల్లి సాగర్(అక్షరం) నేరెళ్ల సంతోష్ (మన వార్త) దేవునూరి రవీందర్ (నవతెలంగాణ)అనిల్, సుధీర్, అంకుస్, సురేష్, సుధాకర్ కత్తెరమళ్ల కిరణ్, బక్కి అనుదీపు తిరుపతి, రాజు, పోశయ్య లు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609